Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

గురువారం 18-06-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక : 01 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## విద్యా విప్లవానికి నాంది

### తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం



న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): ప్రభుత్వ విద్యను సరికొత్త దిశలో నడిపించేందుకు సంకల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తొలి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ను రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో బుధవారం ఘనంగా ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాఠశాల భవనాన్ని ప్రారంభించి, టీపీఎస్ పైలాన్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం 'అల్పాహార పథకాన్ని' ప్రారంభించిన సీఎం, విద్యార్థులతో కలిసి స్వయంగా టిఫిన్ చేశారు.

## పోలవరం బ్యాక్‌వాటర్ ముప్పు

### గ్రామాల రక్షణకు పిపిఏ హామీ : హరీష్ రావు

న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా తెలంగాణ సరిహద్దు గ్రామాలకు ముంపు ప్రమాదం పొంచి ఉందని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఇచ్చిన వినతిపత్రంపై కేంద్రప్రభుత్వానికి చెందిన పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పిపిఏ) సానుకూలంగా స్పందించింది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా వెల్లడించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను, ప్రాణాలను కాపాడేందుకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తున్నట్లు పిపిఏ స్పష్టం చేసిందన్నారు. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై తెలంగాణ ప్రజల ఆందోళనలను కేంద్రం అధికారికంగా గుర్తించడం కీలక పరిణామంగా పేర్కొన్నారు. ప్రభావిత గ్రామాల రక్షణకు హామీ ఇవ్వడం స్వాగతించదగిన విషయమని హర్షం వ్యక్తం చేశారు. అలాగే రైతులు, గిరిజనులు, గ్రామీణ ప్రజల ప్రయోజనాలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని, పునరావాసం, రక్షణ చర్యలు సమయానికి అమలు కావాలని కోరారు.



## కొరత లేదు.. ధరలే మంట!



- సన్న బియ్యానికి రెక్కలు!
- దిగుబడి రికార్డు.. ధరలు షాకింగ్!
- బియ్యం మార్కెట్‌లో సిండికేట్ దందా
- కొరత లేదు.. ధరలే మంట!
- మిల్లర్ల ఆట.. ప్రజలపై భారం
- నిల్వలు పుష్కలం.. ధరలు పరుగు
- సన్న బియ్యంపై కృత్రిమ కొరత
- బియ్యం ధరల వెనుక భారీ స్కామ్?
- సోనామసూరికి భారీ డిమాండ్
- ధరల పెరుగుదలపై ఆందోళన
- మార్కెట్‌ను శాసిస్తున్న మిల్లర్లు
- స్టాక్ బ్లాక్.. ధరలు హైజాక్!
- ప్రజల జేబులకు బియ్యం షాక్
- రికార్డు పంట.. రికార్డు ధరలు
- సన్న బియ్యం సిండికేట్ బండారం!

న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కానీ ఈ రికార్డు స్థాయి దిగుబడులు స్థానిక వినియోగదారులకు మాత్రం ఎలాంటి ఉపశమనాన్ని ఇవ్వడం లేదు. ఓ పక్క రాష్ట్రంలో పండించిన సన్న వడ్ల నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికీ.. ఓపెన్ మార్కెట్లో మాత్రం సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కొంతమంది రైస్ మిల్లర్లు, పెద్ద ఎత్తున వ్యాపారం చేసే హోల్‌సేలర్లు కుమ్మక్కై మార్కెట్లో సన్న బియ్యానికి కృత్రిమ కొరత సృష్టించడమే దీనికి ప్రధాన కారణం. ఈ అక్రమ నిల్వలు, సిండికేట్ దందా కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల బడ్జెట్ తలకిందులవుతోంది.

ట్రేడర్లు, రిటైల్ వ్యాపారుల చెప్పిన వివరాల ప్రకారం.. గత 10 రోజుల్లోనే వివిధ రకాల సన్న బియ్యం ధరలు కిలోకు రూ. 5 నుంచి రూ. 7 వరకు పెరిగాయి. మధ్యతరగతి ఇళ్లల్లో ఎక్కువగా ఉపయోగించే సాంబ మసూరి రకం ధర నిన్నమొన్నటి వరకు కిలో రూ. 62 ఉండగా.. అది ఇప్పుడు ఏకంగా రూ. 68 కి చేరింది. మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉన్న రెండేళ్ల నాటి పాత బియ్యం నిల్వలను మిల్లర్లు గోడౌన్లలోనే తొక్కిపెట్టారని, వాటిని హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ ఏజెంట్ల ద్వారా అత్యధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారని తెలుస్తోంది. డిమాండ్ ఎక్కువగా ఉన్న రకాలను మాత్రమే టార్గెట్

మిగతాది 2 లో..

## 'మేకప్ మంత్రి' వ్యాఖ్యల దుమారం

### అమర్‌నాథ్ రియాక్షన్ ఇదే..!



న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): హోంమంత్రి వంగలపూడి అనితను 'మేకప్ మంత్రి' అని మాజీ మంత్రి అమర్ నాథ్ విమర్శించడంపై టీడీపీ నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. మహిళా హోంమంత్రిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి అనితకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే అమర్ నాథ్ మాత్రం వెనక్కి తగ్గిదిలేదంటున్నారు.

## అవినీతిని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం : మంత్రులు



న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): మాజీ మంత్రి హరీష్ రావు తమ శాఖల్లో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే తాము రాజీనామా చేసేందుకు సిద్ధమని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సవాల్ విసిరారు.బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ శివారులోని బస్టాండ్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు బస్సులో ప్రయాణించిన ఇద్దరు మంత్రులు ప్రయాణికులతో మాట్లాడారు.

## మరోసారి ఆర్బీఐ వద్ద తెలుగు రాష్ట్రాల భారీ అప్పులు




న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా నిర్వహించిన స్టేట్ డెవలప్‌మెంట్ లోన్ వేలంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు భారీ మొత్తంలో నిధులను సమీకరించాయి. రెండు రాష్ట్రాలు కలిపి ఈ వేలం ద్వారా మొత్తం రూ. 6,600 కోట్ల మేర రుణాలు పొందాయి. ఈ నిధులను ఆయా రాష్ట్రాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పాత రుణాల చెల్లింపులు, అలాగే ఇతర అత్యవసర ఆర్థిక అవసరాల కోసం ఉపయోగించనున్నారు.

## అభిమాని కోరిక తీర్చిన పవన్



న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న హనుమకొండ 4సీ కాలనీలోని తన వీరాభిమాని, నిరంజన్‌ను ప్రత్యేకంగా కలిసి పరామర్శించారు. నిరంజన్ అనారోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్, ఆ బాలుడిని చూసి చలించిపోయారు. కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానని నమ్మకం కలిగిస్తూ, గుండె నిబ్బరంతో ఉండాలని నిరంజన్ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు కొండంత మనోధైర్యాన్ని ఇచ్చారు. కేవలం మాటలతోనే సరిపెట్టకుండా ఆ కుటుంబానికి పవన్ కళ్యాణ్ తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరంజన్ వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అక్కడికక్కడే అందజేశారు. అంతటితో ఆగకుండా, ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆ బాబు తల్లికి ఒక క్యాంటీన్ ఏర్పాటు చేసి ఇస్తానని, అలాగే నిరంజన్ సోదరి (పాప) చదువుకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు.

## రూ.100 కోట్ల అవినీతి తిమింగలం రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు



న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరిరావును ఏసీబీ అధికారులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. మంగళవారం ఉదయం నుంచీ ఆయన ఇళ్లు, కార్యాలయం, సన్నిహితుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. రూ.100 కోట్ల అక్రమాస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు.

# పోలవరం బ్యాక్‌వాటర్ ముప్పు..

## గ్రామాల రక్షణకు పిపిఏ హామీ : హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ గ్రామాల భద్రత విషయంలో రాజీ ఉండకూడదన్నారు. పోలవరం వల్ల ప్రభావితమయ్యే ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలని హరీష్ రావు ఆకాంక్షించారు. కేంద్రం ఇచ్చిన హామీలు పూర్తిగా అమలయ్యేలా చూడాలన్నారు. రైతుల భూములు, జీవనోపాధి రక్షించబడాలని, ప్రజల ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత కావాలని ఆశించారు. కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పిపిఏ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమన్వయంతో వ్యవహరించి, ఈ హామీలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో సకాలంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాగా.. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం (ఎఫ్ఆర్ఎల్) వల్ల ముంపునకు గురయ్యే తెలంగాణ పరిధిలోని అన్ని ప్రాంతాలను తగిన ఇంజనీరింగ్ చర్యల ద్వారా రక్షించడం జరుగుతుందని, లేదా పునరావాస-పునర్నిర్మాణ చట్టం కింద ఆ భూములను సేకరించి నష్టపరిహారం అందిస్తామని అథారిటీ పునరుద్ఘాటించింది. ఏప్రిల్ 8, 2025న జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో ఇచ్చిన హామీలకు తాము కట్టుబడి ఉన్నట్లు పీపీఏ తన లేఖలో పేర్కొంది. గోదావరి బేసిన్ పరిధిలోని తెలంగాణ ప్రజల జీవనోపాధిని, వ్యవసాయ భూములను రక్షించడానికి శాస్త్రీయ అంచనాలు, వరద నివారణ చర్యలు, రక్షణ వ్యవస్థలను సమగ్రంగా పరిశీలించి అమలు చేస్తామని అథారిటీ వెల్లడించింది.

# 'మేకప్ మంత్రి' వ్యాఖ్యల దుమారం

## అమర్‌నాథ్ రియాక్షన్ ఇదే..!

మొదటి పేజీ తరువాయి



విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై కేసులు పెట్టినా, అరెస్ట్ చేసి జైలుకు పంపినా మాత్రం తాను చేసి కామెంట్స్‌కు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికే మాట్లాడానని చెప్పారు. తాను మాట్లాడిన దానిలో ఏం తప్పులేదని ఆయన మద్దతిచ్చుకున్నారు. తాను చేసిన కామెంట్స్ కరెక్టేనా కాదా అనేది ప్రజలు నిర్ణయిస్తారని తెలిపారు. ఏ కేసు పెట్టినా ఫేస్ చేసేందుకు తాను రెడీ అని మాజీ మంత్రి అమర్ నాథ్ స్పష్టం చేశారు. గతంలో జగన్, భారతిపై అనిత అనుచిత వ్యాఖ్యాలు చేశారని, ఇప్పటి వరకూ కూడా ఆ వ్యాఖ్యలకు క్షమాపలు చెప్పలేదని గుర్తు చేశారు. ఆ సమయంలో టీడీపీ అధినాయకత్వం వాళ్ల మాటలకు వత్తాసు పలికిందని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.

# విద్యా విప్లవానికి నాంది

## తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి



కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా, అంతర్జాతీయ ప్రమాణాలతో రూ. 15 కోట్ల వ్యయంతో ఈ పాఠశాలను అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు పూర్తి ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్యాబోధన అందిస్తారు. ప్రస్తుతం ఇక్కడ 1,814 మంది విద్యార్థులు చదువుతున్నారు. డిజిటల్ క్లాస్‌రూమ్స్, సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీ, జిమ్, డైనింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నిస్ వంటి ఆటల కోసం ప్రత్యేక మైదానాలు, కోచ్‌లను అందుబాటులో ఉంచారు. చుట్టుపక్కల గ్రామాల విద్యార్థుల కోసం 5 ప్రత్యేక స్కూల్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు సాయంత్రం స్నాక్స్ కూడా అందిస్తారు.

పైలట్ ప్రాజెక్ట్‌గా 4 స్కూళ్లు.. లక్ష్యం 100

ప్రభుత్వం ఈ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద మొదటి విడతలో నాలుగు పాఠశాలల్లో ప్రారంభించింది. రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్ల, మంచాలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వంగూరు, పోల్కంపల్లి పాఠశాలలు ఇందులో ఉన్నాయి. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అధికారులు వెల్లడించారు.

# అవినీతిని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం : మంత్రులు



**న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం):** మాజీ మంత్రి హరీష్ రావు తమ శాఖల్లో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే తాము రాజీనామా చేసేందుకు సిద్ధమని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సవాల్ విసిరారు. బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ శివారులోని బస్టాండ్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు బస్సులో ప్రయాణించిన ఇద్దరు మంత్రులు ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రయాణికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రులకు వివరించగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద వారిద్దరూ మీడియాతో మాట్లాడుతూ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎలా ఉంది అనే విషయమై పరిశీలించామని, ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలు సంతోషం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

పథకం ప్రారంభించిన తొలి రోజుల్లో ప్రతిపక్షాలు ఆటో డ్రైవర్లను ప్రభుత్వం పైకి ఉసిగొల్పాయని అన్నారు. అయితే ఆటో కార్మికుల సంక్షేమానికి కూడా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇటీవల నీట్ పరీక్ష రద్దు కావడం, మళ్లీ ఆ పరీక్ష నిర్వహిస్తుండడంతో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆ రోజు బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పుడు తమ హాల్ టికెట్ చూపిస్తే ఉచితంగా రవాణా సదుపాయం కల్పించేందుకు సీఎం సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు 1142 కోట్లతో సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ జరిగితే హరీష్ రావు మాత్రం రెండు వేల కోట్ల స్కామ్ జరిగినట్లు ఆరోపించడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన విధంగానే తమ ప్రభుత్వంలో కూడా అవినీతి జరుగుతుందనే ఊహలో హరీష్ రావు ఉన్నారని అన్నారు. ఎస్సీ, బీసీ మైనారిటీ మంత్రుల మైనందునే హరీష్ రావు దొర తమపై తన అహంకారాన్ని చూపిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మీనారాయణ గౌడ్, కొత్త తిరుపతి రెడ్డి, దావు సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభిమాని కోరిక తీర్చిన పవన్



**న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న హనుమకొండ 4సీ కాలనీలోని తన వీరాభిమాని, నిరంజన్‌ను ప్రత్యేకంగా కలిసి పరామర్శించారు. నిరంజన్ అనారోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్, ఆ బాలుడిని చూసి చలించిపోయారు. కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానని నమ్మకం కలిగిస్తూ, గుండె నిబ్బరంతో ఉండాలని నిరంజన్ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు కొండంత మనోధైర్యాన్ని ఇచ్చారు. కేవలం మాటలతోనే సరిపెట్టకుండా ఆ కుటుంబానికి పవన్ కళ్యాణ్ తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరంజన్ వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అక్కడికక్కడే అందజేశారు. అంతటితో ఆగకుండా, ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆ బాబు తల్లికి ఒక క్యాంటీన్ ఏర్పాటు చేసి ఇస్తానని, అలాగే నిరంజన్ సోదరి (పాప) చదువుకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వస్తున్నారనే సమాచారంతో హనుమాన్ నగర్ పరిసర ప్రాంతాలకు అభిమానులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారి నిరంజన్‌ను పరామర్శించిన అనంతరం బయటకు వచ్చిన పవన్ కళ్యాణ్.. తనను చూసేందుకు వచ్చిన ప్రజలకు, అభిమానులకు ఆత్మీయంగా అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ పరామర్శ కార్యక్రమం ముగిసిన వెంటనే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్కడి నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రకాళి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి బయలుదేరి వెళ్లారు.

# రూ.100 కోట్ల అవినీతి తిమింగలం

## రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు



**న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం):** ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరిరావును ఏసీబీ అధికారులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. మంగళవారం ఉదయం నుంచీ ఆయన ఇళ్లు, కార్యాలయం, సన్నిహితుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. రూ.100 కోట్ల అక్రమాస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు. నాంపల్లి ఏసీబీ కోర్టులో నరహరిరావును హాజరుపరచగా.. కోర్టు 14 రోజులపాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను చంచల్ గూడ జైలుకు తరలించారు.

నరహరి ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో రూ.1.54 కోట్ల నగదు, బ్యాంక్ అకౌంట్లలో రూ.2.29 కోట్లు, ఆయన పేరిటే రూ.5 కోట్ల విలువైన ఫిక్స్ డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు. అంతేకాక భారీగా బంగారం, వెండి ఆభరణాలను కూడా సీజ్ చేశారు. ఆయన ఇంటిలో 1.3 కిలోల బంగారం, 8 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. ఇవే కాకుండా విలువైన బాండ్ పేపర్లు, ల్యాండ్ పేపర్లు స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలిలో ఒక జీ ప్లస్ 3 భవనం, నార్సింగిలో 2 హైరైజ్ బిల్డింగ్స్, పుప్పాలగూడ, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో మరికొన్ని హైరైజ్ బిల్డింగ్స్ ను అక్రమంగా సంపాదించినట్లు గుర్తించారు. రంగారెడ్డి జిల్లాలో 5 ఓపెన్ ప్లాట్లు, మహేశ్వరంలో వ్యవసాయ భూమి, ఛత్రినాకలో జీప్లస్ 2 బిల్డింగ్ లకు సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేశారు. ఆయన సంపాదనకు, సోదాల్లో బయటపడిన కళ్లు చెదిరే స్థిరాస్తులకు ఏమాత్రం సంబంధం లేకపోవడంతో ఏసీబీ అధికారులే వాటిని చూసి షాకయ్యారు. వాటన్నింటి విలువ మార్కెట్లో సుమారు రూ.100-రూ.150 కోట్ల వరకూ ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# కొరత లేదు.. ధరలే మంట!

## సన్న బియ్యానికి రెక్కలు!

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ రాష్ట్రంలో ఏటా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం, వివిధ సంస్థలు సేకరిస్తున్నాయి. దీనికి అదనంగా మరో 10 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యమైన సన్న వడ్లను మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. రాష్ట్రంలో ప్రతి ఏటా సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉత్పత్తి అవుతోంది. ఇంత భారీ స్థాయిలో ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ మార్కెట్లో కొరత ఏర్పడటం వెనుక పెద్ద స్కామ్ ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. పేద, దిగువ మధ్యతరగతి వర్గాల నుంచి సంపన్నుల వరకు అందరూ రోజువారీ ఆహార అవసరాల కోసం సన్న బియ్యాన్నే ఇష్టపడుతుండటంతో వీటికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా కర్నూలు, నిజామాబాద్, బాపట్ల, కరీంనగర్ జిల్లాల సోనామసూరి రకాలకు మార్కెట్లో విపరీతమైన క్రేజ్ ఉంది.

సన్న బియ్యం పోషక విలువలతో కూడిన ముఖ్యమైన ఆహారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వైట్ రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలకే సరఫరా చేస్తుంది. దీంతో బహిరంగ మార్కెట్లో సన్న బియ్యానికి డిమాండ్ మరింత పెరిగింది. ఈ మార్కెట్ డిమాండ్‌ను కొందరు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. నిల్వలను బ్లాక్ చేసి, మార్కెట్లోకి తగినంత స్టాక్ రాకుండా అడ్డుకుంటున్నారు. బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని.. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో రైస్ మిల్లులపై దాడులు నిర్వహించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# నేడు మంత్రుల అనధికారిక కేబినెట్ భేటీ..

## రైతు భరోసా, విత్తనాల పంపిణీపై కీలక చర్చ!



**న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం):** సచివాలయం వేదికగా నేడు మంత్రుల అనధికారిక కేబినెట్ భేటీ జరగనుంది. రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షేమమే ప్రధాన అజెండాగా ఈ ఉన్నత స్థాయి సమావేశం సాగనుంది. రైతులు ఎంతగానో ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధుల విడుదల తేదీపై ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. అదేవిధంగా ప్రస్తుత సీజన్‌లో భూసారాన్ని కాపాడేందుకు పంటల మార్పిడి విధానం, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తనాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయడం వంటి కీలక వ్యవసాయాధారిత అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుంది. ఈ సమావేశంలో భాగంగా ఆయా శాఖల పనితీరు, ప్రస్తుత ప్రగతిపై మంత్రుల నుంచి ప్రభుత్వం నివేదికలను తీసుకోనుంది.

# మరోసారి ఆర్బీఐ వద్ద తెలుగు రాష్ట్రాల భారీ అప్పులు

మొదటి పేజీ తరువాయి




ఈ వేలంలో ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా నిధులను దక్కించుకుంది. ఏపీ ప్రభుత్వం మూడు టెన్యూర్స్ కు గాను మొత్తం రూ.4,600 కోట్లను సేకరించింది. ఇందులో 8 సంవత్సరాల గడువు గల రుణాలపై సుమారు 7.81 శాతం వడ్డీ రేటు నిర్ణయించబడగా, 16 సంవత్సరాలు, 30 సంవత్సరాల దీర్ఘకాలిక రుణాలపై సుమారు 7.91 శాతం వడ్డీ రేటు ఖరారైంది.

మరోవైపు తెలంగాణ కూడా ఈ వేలం ద్వారా 2,000 కోట్ల నిధులను సమకూర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వం 2033, 2037, 2047 సంవత్సరాల గడువుతో అంటే సుమారు 7 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల కాలపరిమితితో ఈ రుణాలను తీసుకుంది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ సేకరించిన ఈ బాండ్లపై వడ్డీ రేట్లు 7.75 శాతం నుండి 7.92 శాతం వరకు నమోదయ్యాయి.

మరోసారి ఆర్బీఐ వద్ద తెలుగు రాష్ట్రాల భారీ అప్పులు

న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా నిర్వహించిన స్టేట్ డెవలప్‌మెంట్ లోన్ వేలంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు భారీ మొత్తంలో నిధులను సమీకరించాయి. రెండు రాష్ట్రాలు కలిపి ఈ వేలం ద్వారా మొత్తం రూ. 6,600 కోట్ల మేర రుణాలు పొందాయి. ఈ నిధులను ఆయా రాష్ట్రాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పాత రుణాల చెల్లింపులు, అలాగే ఇతర అత్యవసర ఆర్థిక అవసరాల కోసం ఉపయోగించనున్నారు.

ఈ వేలంలో ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా నిధులను దక్కించుకుంది. ఏపీ ప్రభుత్వం మూడు టెన్యూర్స్ కు గాను మొత్తం రూ.4,600 కోట్లను సేకరించింది. ఇందులో 8 సంవత్సరాల గడువు గల రుణాలపై సుమారు 7.81 శాతం వడ్డీ రేటు నిర్ణయించబడగా, 16 సంవత్సరాలు, 30 సంవత్సరాల దీర్ఘకాలిక రుణాలపై సుమారు 7.91 శాతం వడ్డీ రేటు ఖరారైంది.

మరోవైపు తెలంగాణ కూడా ఈ వేలం ద్వారా 2,000 కోట్ల నిధులను సమకూర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వం 2033, 2037, 2047 సంవత్సరాల గడువుతో అంటే సుమారు 7 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల కాలపరిమితితో ఈ రుణాలను తీసుకుంది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ సేకరించిన ఈ బాండ్లపై వడ్డీ రేట్లు 7.75 శాతం నుండి 7.92 శాతం వరకు నమోదయ్యాయి.

# కాక్రోచ్ పార్టీ ఎన్నికల బరిలోకి దిగనుందా?




**న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం):** రాబోయే ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన తమకు లేదని కాక్రోచ్ జనతా పార్టీ(సిజేపీ) తేల్చి చెప్పింది. ఇటీవలి కాలంలో విద్యావ్యవస్థలోని లోపాలపై దేశవ్యాప్తంగా నిరసనలతో హోరెత్తిస్తున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' తమ భవిష్యత్తు కార్యాచరణపై కీలక ప్రకటన చేసింది. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ ఎక్కడా పోటీ చేసే ఆలోచన లేదని సీజేపీ అధినేత అభిజిత్ దీప్కే స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తారా అంటూ మీడియా అడిగిన ప్రశ్నకు దీప్తకే సమాధానం చెబుతూ.. హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో పోటీ చేయరని, తమ ఉద్దేశం ఎన్నికల రాజకీయాలు కాదని ఆయన తేల్చిచెప్పారు. తమ సంస్థ కేవలం ఎన్నికల్లో సీట్లు గెలవడానికి పెట్టింది కాదని, విద్యా వ్యవస్థలో జరుగుతున్న అనియమితులు, పేపర్ లీకులు, దేశాన్ని వేధిస్తున్న నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలపై పోరాడే ఒక నిరసనా ఉద్యమంగా మాత్రమే కొనసాగుతుందని వివరించారు.

ఈ తాజా ప్రకటనతో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తన ఆశయాలను, ఉద్దేశాలను ప్రజల ముందు మరింత స్పష్టంగా ఉంచింది. అధికారం కోసం కాకుండా, కేవలం విద్యార్థుల, నిరుద్యోగ యువత హక్కుల కోసమే తాము నిలబడతామని చాటిచెప్పింది. ప్రస్తుతం ఈ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యా సంస్కరణల కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు, శాంతియుత నిరసనలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. కాగా ఇటీవల జైపూర్ లో జరిగిన దాడి వెనుక ఆర్ఎస్ఎస్ హస్తం ఉందని అభిజిత్ దీప్కే ఆరోపించారు.

# జి7 సమ్మిట్ లో ఒమన్ నౌక దాడిని ప్రస్తావించిన మోడీ



**న్యూస్ డెస్క్, 17 జూన్ (ఇది కద నిజం):** ప్రపంచ అగ్రదేశాల వేదికైన జి7 సమ్మిట్‌లో భారత ప్రధాని నరేంద్ర మోడీ సముద్ర మార్గాల భద్రతపై గళమెత్తారు. ఇటీవలి కాలంలో ఒమన్ తీరం సమీపంలో వాణిజ్య నౌకలపై జరిగిన దాడుల అంశాన్ని ఆయన అంతర్జాతీయ సమ్మిట్ లో ప్రస్తావించారు. అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన ఈ సముద్ర రవాణా మార్గాల్లో తలెత్తుతున్న అశాంతిపై ప్రధాని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

భారత నావికుల మృతిపై పరోక్ష ప్రస్తావన..

ఇటీవలి కాలంలో అమెరికా నౌకాదళం జరిపిన దాడుల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. సముద్ర మార్గాల్లో అమాయక నావికుల ప్రాణాలు బలికావడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే మారిటైమ్ సెక్యూరిటీ ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని జి7 దేశాల అధినేతలకు ప్రధాని పిలుపునిచ్చారు.

హార్ముజ్ జలసంధిలో స్వేచ్ఛా రవాణా అత్యవసరం!

ప్రపంచ చమురు, వస్తు రవాణాలో కీలక భూమిక పోషిస్తున్న హార్ముజ్ జలసంధి ద్వారా స్వేచ్ఛా నావికా రవాణా నిరంతరాయంగా సాగాలని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఈ మార్గాల్లో ఎలాంటి అడ్డంకులు సృష్టించినా అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. అంతర్జాతీయ చట్టాలకు లోబడి సముద్ర మార్గాల భద్రతను రక్షించడంలో అన్ని దేశాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
గురువారం 18-06-2026

# వనమాల కనపర్తిలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాలు దిద్దించిన సర్పంచ్ ఎల్లస్వామి**



**ఇది కద నిజం ఐనవోలు/జూన్ 17**

హనుమకొండ జిల్లా:వనమాల కనపర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేపాక ఎల్లస్వామి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లస్వామి మాట్లాడుతూ,"చిన్నారులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి.తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నాం"అని అన్నారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ నాతి రవళిక, 4వ వార్డు మెంబర్ రేపాక వినయ్, అంగన్‌వాడీ టీచర్,ఆయా, చిన్నారులు,వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్ డిమాండ్**

**ఇది కద నిజం భూపాలపల్లి**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ-2009) నిబంధనలను తుంగలో తొక్కుతూ, నిరుపేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్ డిమాండ్ చేశారు. స్థానిక పాత్రికేయుల సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు.ప్రస్తుతం సమాజంలో విద్యను ఒక పవిత్రమైన సేవగా కాకుండా లాభాపేక్షతో కూడిన పక్కా వ్యాపారంగా మార్చేస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నూతన విద్యా సంవత్సరం అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రుల నుండి డొనేషన్లు, ఫీజుల రూపంలో భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయని, ఇది విద్యాహక్కు చట్టం మూల ఉద్దేశాలకే విరుద్ధమని మండిపడ్డారు. కొన్ని విద్యాసంస్థలు మరింతగా తెగబడి, విద్యార్థులకు అవసరమైన నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు, బెల్టులు, టైలు మరియు స్టేషనరీ వస్తువులను బయట మార్కెట్ లోని దుకాణాలలో కొనుగోలు చేసే కనీస అవకాశం కూడా ఇవ్వకుండా, పాఠశాలల ప్రాంగణాల్లోనే స్వయంగా విక్రయిస్తూ అక్రమ సంపాదనకు తెరలేపాయని ఆరోపించారు. దీనివల్ల ఒక్కో విద్యార్థిపై తల్లిదండ్రులు అదనంగా రూ. 2000 నుండి రూ. 4000 వరకు ఆర్థిక భారం మోయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అసలు విద్యాహక్కు చట్టం అమలు ఎక్కడైనా ఉందా అని ఆయన విద్యాశాఖ అధికారులను నిలదీశారు. చట్టం ప్రకారం అన్ని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రాథమిక దశ ప్రవేశాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన నిరుపేద పిల్లల కోసం 25 శాతం సీట్లను ఉచితంగా కేటాయించాల్సిన చట్టబద్ధమైన బాధ్యత యాజమాన్యాలపై ఉన్నప్పటికీ, జిల్లాలో ఎక్కడా ఇది అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం




రూపొందించిన విద్యాహక్కు చట్టం--2009 ఎప్పుడో అమల్లోకి వచ్చినప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు దాన్ని పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో పాలకులు విఫలమయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి, అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఈ 25 శాతం ఉచిత రిజర్వేషన్ సీట్ల కేటాయింపు ప్రక్రియపై నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు పాటించని స్కూళ్ల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఆర్టీఈ చట్టం-2009 నిబంధనల ప్రకారం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, సురక్షితమైన తాగునీరు, బాలబాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, ఆటస్థలం, ప్రమాదాల నివారణకు అగ్నిమాపక పరికరాలు (ఫైర్ యాక్టింగ్విషర్స్), అత్యవసర ప్రథమ చికిత్స పెట్టె (ఫస్ట్ ఎయిడ్ కిట్) వంటి కనీస మౌలిక వసతులు ఉండేలా యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకురావాలని నవీన్ కోరారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా,మండల ముఖ్య నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మార్క్ పాలన.. నిరుపేదలకు కొండంత అండ

**-- సంక్షేమ పథకాలతో ఇళ్లకు వెలుగులు..**
**ఎమ్మెల్యే రేవూరి ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రగతి**
**-- పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ యూత్ నాయకుడు ఇఫ్తాకర్**

**ఇది కద నిజం ఆత్మకూరు / జూన్ 17 :**




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి, రైతులకు , మహిళలకు , యువతకు మరియు వృద్ధులకు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పలు పథకాలను అమలు చేస్తోందని ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ఇష్తకర్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైతులకు రైతు భరోసా, చేయూత పథకం వంటి అన్ని పథకాలు అర్హులైన కుటుంబాలకు సంక్షేమ ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పలు కొత్త సామాజిక భద్రతా కార్యక్రమాలు, కుటుంబ బీమా వంటి పథకాలను కూడా ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం రైతు భరోసా, చేయూత పింఛన్లు మహిళా సాధికారతకు మహాలక్ష్మి వంటి సంక్షేమ కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు ప్రతి పేదోడి ఇంటికి చేరడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సామాజిక భద్రత మరియు సమాన అవకాశాల కోసం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామారెడ్డి గారి చొరవతో పలు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయనీ ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇఫ్తాకార్ అన్నారు.

# ప్రజా సంక్షేమ వేదిక రోడ్డు భద్రతా పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**





**ఇది కద నిజం హైదరాబాద్**

దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా "ప్రజా సంక్షేమ వేదిక" సామాజిక సేవా సంస్థ రూపొందించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) బుధవారం తన అధికారిక క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. సమాజంలో రోడ్డు భద్రతపై ప్రజలకు, వాహనదారులకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ పోస్టర్లను ముద్రించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైందని, ప్రయాణాలు చేసే సమయంలో వాహనదారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యధిక ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో ప్రయాణించే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేశారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని, అది మన ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా బలితీసుకుంటుందని హెచ్చరించారు.ముఖ్యంగా యువత మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవింగ్ చేయకూడదని (డ్రంక్ అండ్ డ్రైవ్), వేగ పరిమితిని దాటకుండా జాగ్రత్తలు వహించాలని పిలుపునిచ్చారు.ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించి,సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ వేదిక సామాజిక సేవా సంస్థ బృందాన్ని, వారి సామాజిక బాధ్యతను ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించి, ప్రభుత్వ పరంగా పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రతిష్టాత్మక పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మడికొండ రఘుపతి, ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా సంక్షేమ వేదిక ముఖ్య నాయకులు,ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్తుపల్లి సింగరేణి కాంట్రాక్ట్ డ్రైవర్స్ అసోసియేషన్‌కు నూతన కమిటీ"



**సత్తుపల్లి,ఆర్ సి,జూన్ 17(ఇది కద నిజం) న్యూస్:** స్థానిక సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి సంస్థ కాంట్రాక్ట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఘనంగా నిర్వహించగా, అధ్యక్షుడిగా వల్లెపు ప్రసాదరావు, ఉపాధ్యక్షుడిగా చెట్టిమల్ల అంజని కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంతాల భూనిర్వాసితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో వాహనాల నిర్వహణ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సింగరేణి సంస్థ అభివృద్ధికి డ్రైవర్స్ అసోసియేషన్ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే కాంట్రాక్ట్ డ్రైవర్ల జీతభత్యాల పెంపు, సీ.ఎం.పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ వైద్య సదుపాయాలు ప్రతి కార్మికుడికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో: సింగరేణి కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, ఉద్యోగులు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# జనరల్ బాడీ తీర్మానాలపై సంతకాలు చేయలేదు-బీఆర్ఎస్ కౌన్సిలర్లు

**నిబంధనలు పాటించలేదని, అభివృద్ధికి విఘాతం కల్పిస్తే సహకరించబోమని హెచ్చరిక**

**ఇది కద నిజం వర్ధన్నపేట /జూన్ 17**

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 3వ వార్డ్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు నివాసంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు.జరిగిన మున్సిపల్ జనరల్ బాడీ సమావేశంలో తాము ఎలాంటి తీర్మానాలపై సంతకాలు చేయలేదని కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవ రావు, సిలివేరు కుమారస్వామి యాదవ్ స్పష్టం చేశారు. తాము గెలిచిన తర్వాత జరిగిన మొదటి జనరల్ బాడీ సమావేశానికి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు హాజరైనప్పుడు, మున్సిపల్ సిబ్బంది హాజరు రిజిస్టర్‌పై మాత్రమే సంతకాలు చేయించుకున్నారని, తీర్మానాలపై కాదని వారు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేసిన అభివృద్ధే ఉందని,ప్రస్తుత మూడేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి జఫర్‌గఢ్ వెళ్లే రోడ్డులోని డివైడర్, సెంట్రల్ లైటింగ్ తొలగించి తాత్కాలిక కోర్టు ఏర్పాటు చేస్తామన్న ప్రకటనపై తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అన్నారు."అభివృద్ధికి మేం సహకరిస్తాం.కానీ గతంలో చేసిన అభివృద్ధికి విఘాతం కల్పిస్తే మాత్రం సహకరించేది లేదు"అని కౌన్సిలర్లు హెచ్చరించారు. మొదటి సమావేశంలోనే సమావేశ నియమ నిబంధనలు తెలియజేయకుండా, ఎజెండా చదివి ఆమోదం తెలిపినట్లు చెప్పడం సరికాదని, నిన్నటి జనరల్ బాడీ సమావేశాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు తిరుపతి సురేష్, చిలువేరు రమ-రాజశేఖర్, బానోత్ జ్యోతి-నవీన్, తుమ్మల అరుణ-శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలకు నోటుబుక్స్, టేబుల్ పంపిణీ"




**కల్లూరు,జూన్ 17(ఇది కద నిజం) న్యూస్:** ఖమ్మంజిల్లా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ధాతల సహకారంతో నోటుబుక్స్ పంపిణీ చేశారు. వచ్చానాయక్ తండా, కల్లవాడు, శాంతినగర్, ఖాన్‌ఖాన్‌పేట, ఎన్ఎస్‌పీ పాఠశాల, జీడీపీ పల్లి పాఠశాలలలో ప్రతి విద్యార్థికి ఐదు నోటుబుక్స్ చొప్పున అందజేశారు.

అదేవిధంగా జీడీపీ పల్లి పాఠశాలకు టేబుల్‌ను ప్రధానోపాధ్యాయురాలు శిరీషకు ఎంఈఓ వజీర్ మియా చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న స్ఫూర్తి ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంఈఓ శ్రీమతి పత్తిపాటి నివేదిత, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం కోటేశ్వరి, ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మర్రెల వెంకటేశ్వర్లు, ఎస్కే ముజీమ్, దేవేందర్, దామల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయండి

**రెండున్నర ఏండ్లైనా ఎన్నికల వాగ్దానాలు అమలు జరపరా?**
**శ్రమజీవులైన కూలీలలనుఇంకెంతకాలం దగా చేస్తారు**
**బి కె యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**

**ఇది కద నిజం, పర్వతగిరి, జూన్ 17 :**

రాష్ట్రంలోని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు జరుపుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి రెండున్నర ఏండ్లైన అమలు జరపక తీరని అన్యాయం చేస్తున్న ప్రభుత్వ తీరును భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు రెండు విడతలుగా నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం నీటి మీది రాతైందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం డేటా ప్రకారం 100 రోజుల పనిలో కనీసం 20 రోజులు పని చేసిన వారిని ఈ పథకం ప్రయోజనానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు .రాష్ట్రంలోని 10 లక్షల మందికి పైగా వ్యవసాయ కూలీలు ఉపాధి కార్మికులు దరఖాస్తులు పెట్టుకొని ప్రభుత్వ ఆఫీసుల చుట్టు తిరిగి తిరిగి వేసారి పోతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే వ్యవసాయ కార్మికులుగా, ఉపాధి హామీ కూలీలుగా తమ జీవితాలను కొనసాగిస్తున్నారని, వారికి సరైన పనులు లేక చాలీచాలని కూలి డబ్బులతో అత్యంత దుర్భరంగా జీవితాలను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామీణ నిరుపేదల జీవితాలతో పాలకులు చెలగాట మాడటం దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి రైతు కూలీల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత



దగా చేయడం పాలకులకు పరిపాటిగా మారిందన్నారు."ఓడ ఎక్కే దాకా ఓడ మల్లన్న,ఓడ దిగినంక బోడి మల్లన్న" అన్న చందంగా ప్రభుత్వ తీరు తయారైందన్నారు. చేసిన వాగ్దానాలను అమలు జరపకుండ మోసం చేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు జరపాలన్నారు. సంవత్సరానికి రూ.12,000 చొప్పున రెండున్నర ఏండ్లకు గాను రూ.30 వేల చొప్పున అర్హులైన వ్యవసాయ కార్మికులకు తక్షణమే అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో వ్యవసాయ కార్మికుల, ఉపాధి కూలీల, గ్రామీణ శ్రమజీవుల సంఘటిత పోరాటాలతో వారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వెంకట్రాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సినిమా న్యూస్

## కోర్ట్‌రూమ్‌లో కీర్తి సురేష్




'మహానటి' సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్‌కు గత కొద్ది కాలంగా బాక్సాఫీస్ వద్ద పెద్దగా అదృష్టం కలిసి రావడం లేదు. గత ఏడాది ఆమె నటించిన చిత్రాలేవీ ప్రేక్షకులను అంతగా మెప్పించలేకపోయాయి. ఈ నేపథ్యంలో ఎలాగైనా ఒక భారీ హిట్‌తో మళ్లీ ఫామ్‌లోకి రావాలనే పట్టుదలతో కీర్తి సురేష్ సరికొత్త ప్రయోగం చేయబోతున్నారు. ఇన్నాళ్లూ ఎక్కువగా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పాత్రలతో అలరించిన ఈ బ్యూటీ.. ఈసారి మొదటిసారిగా ఒక పవర్‌ఫుల్ కోర్ట్‌రూమ్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో కోర్ట్‌రూమ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి 'సత్యవాన్ సావిత్రి' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాతో ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకుడిగా చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఇందులో కీర్తి సురేష్ లాయర్ పాత్రలో ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నట్లు సమాచారం.

ఈ చిత్రంలో ప్రముఖ కోలీవుడ్ దర్శకుడు మిస్కిన్ ఒక కీలకమైన పాత్రలో నటిస్తుండటం విశేషం. హార్ట్ బీట్ సిరీస్ ద్వారా గుర్తింపు పొందిన చారుకేష్‌తో పాటు బాల శరవణన్, శిల్పా మంజునాథ్ మధుసూదన్, ఆర్ సుందరరాజన్, బ్రిగిడా, మాలా పార్వతి.ఎ. వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేదికకారన్‌పట్టిఎస్.శక్తివేల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. జీ స్టూడియోస్ సమర్పిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా మూవీ మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కోర్ట్‌రూమ్ డ్రామా మూవీని జూలై 24న థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు నటి కీర్తి సురేష్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. ఈ చిత్రంతో కీర్తి సురేష్ మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కడం ఖాయమని ఆమె అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## రామ్ సరికొత్త ప్రయోగం

రామ్ పోతినేని తన కెరీర్‌లో తొలిసారిగా తానే కథ రాసుకుని, హీరోగా నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో ఓ సినిమాను రూపొందించబోతున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇప్పటికే వెలువడింది. ప్రస్తుతం ఈ మూవీ 'రాపో-23' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోంది. ఈ సినిమాలో హీరోయిన్ ఎంపిక కోసం ప్రస్తుతం మేకర్స్ పెద్ద ఎత్తున వెతుకులాట ప్రారంభించినట్లు తెలుస్తోంది. మొదటగా హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టిని తీసుకున్నట్లు వార్తలు వినిపించాయి. అయితే, ఈ సినిమా కోసం ఆమె దాదాపు కోటిన్నర వరకు పారితోషికం డిమాండ్ చేసినట్లు సమాచారం.


అంత మొత్తాన్ని చెల్లించే ఉద్దేశం లేకపోవడంతో మేకర్స్ ఆమెను పక్కన పెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. దాంతో ఇప్పుడు కయాదు లోహర్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆమె డేట్స్ అడ్జస్ట్ కాకపోతే, సంయుక్త మీనన్‌ను మరో ఆప్షన్‌గా భావిస్తున్నట్లు సమాచారం. ఇకపోతే, తన తొలి దర్శకత్వ సినిమా కోసం రామ్ కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెలలో రెండు రోజుల పాటు డెమో షూట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అది సంతృప్తికరంగా వస్తే వెంటనే గోవాలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అక్కడ లొకేషన్ల వెతుకులాట కూడా మొదలైనట్లు సమాచారం. మొత్తానికి తన తొలి దర్శకత్వ సినిమా కోసం రామ్ పక్కా ప్లానింగ్‌తో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.



## రణబాలిలో కరువు రాక్షసుడు ఆర్నాల్డ్

విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రణబాలి'. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీకి రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. 19వ శతాబ్దపు బ్రిటిష్ వలస పాలన కాలం నాటి యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. రాయలసీమ ప్రాంతంలో సంభవించిన తీవ్ర కరువు, బ్రిటిష్ వారి అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడి కథనే ఈ 'రణబాలి'.

ఈ మూవీలో వీరోచిత యోధుడిగా విజయ్ దేవరకొండ కనిపించనుండగా, రష్మిక జయమ్మ అనే పవర్ ఫుల్ రోల్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా నుంచి తాజాగా బిగ్ అప్డేట్ వచ్చింది. హాలీవుడ్ క్లాసిక్ ది మమ్మీ సినిమాలో విలన్ గా భయపెట్టిన ఆర్నాల్డ్ వోస్లూ ఈ మూవీలో భయంకరమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. సర్ థియేడర్ హెక్టర్ పాత్రలో ఆయన మెరుగునున్నారు. ఆర్నాల్డ్ వోస్లూ పుట్టిన రోజు నేపథ్యంలో మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేస్తూ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోకి ఆయనకు స్వాగతం పలికారు. కాగా ఈ సినిమాలో ఆర్నాల్డ్ వోస్లూకి విజయ్ తో సమానంగా రెమ్యూనరేషన్ ఇస్తున్నట్లు టాక్. దాదాపు రూ.30 వరకు ఆర్నాల్డ్ వోస్లూకు దక్కే ఛాన్స్ ఉందని సమాచారం.




## రెబల్ ఫ్యాన్స్ యుద్ధానికి సిద్ధమవండి!

టాలెంటెడ్ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఫౌజీ'. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాను మైత్రీ మూవీ మేకర్స్ వారు అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం రెబల్ స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ, మేకర్స్ ఎలాంటి అప్డేట్ ఇవ్వడం లేదు. ఫస్ట్ లుక్ మినహా, ఇప్పటివరకు మరో అప్‌డేట్ ఇవ్వకుండా సైలెంట్‌గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు.

అయితే ప్రస్తుతం 'స్పిరిట్' షూటింగ్‌తో బిజీగా ఉన్న ప్రభాస్.. తన ఫోకస్‌ను 'ఫౌజీ' వైపు మళ్లించాడని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని త్వరగా పూర్తి చేసేందుకు బల్క్ డేట్స్ కేటాయించినట్టుగా సమాచారం. అంతేకాదు.. వచ్చే నెలలో 'ఫౌజీ' టీజర్‌ను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. టీజర్‌తోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. నిజానికి వచ్చే దసరాకు ఫౌజీ రిలీజ్ కానుందని వార్తలు వచ్చాయి. కానీ, ఇప్పుడు డిసెంబర్‌లో భారీ ఎత్తున విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ సినిమాను డిసెంబర్ 3వ తేదీన విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం మేకర్స్ ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లతో డిజిటల్ రైట్స్ డీల్ క్లోజ్ చేసే పనిలో ఉన్నారు. ఈ ఓటీటీ బిజినెస్ పూర్తయిన వెంటనే అఫీషియల్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నారట. కాగా, ఈ పీరియాడిక్ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మరి ఫౌజీ ఎలా ఉంటుందో చూడాలి.

